17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 16 మే 2024 | పేజీలు 8


## సత్యసాయి జిల్లాలో 144 సెక్షన్ కొనసాగింపు : ఎస్పీ



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎన్నికల నుండి కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు పాల్పడిన, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎక్కడ గుంపులు ,గుంపులుగా ఉండకూడదని, అనుమతులు లేకుండా ఎక్కడ సభలు ప్రచారాలు నిర్వహించకూడ దన్నారు. ఎవరైనా అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి అందరూ సమయస్ఫూ ర్తితో ఉండాలని, ఎక్కడ ఎటువంటి అల్లర్లు గొడవలకు వెళ్లకూడదని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభు త్వ ఉద్యోగులకు ,పెళ్లిళ్లు, అంత్యక్రియలకు మినహా యింపు ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ( 144 )సెక్షన్ జిల్లాలో

మిగతా 4లో

## వక్ర మార్గంలో అక్రమ అడ్మిషన్లు..

- వేసవి సెలవులు ముగియక ముందే చేరికలు...
- విద్య దందాకు తెరలేపిన చైనా...
- అదే తీరున ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు...
- నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న పలు విద్యాసంస్థలు
- ఇకనైనా చర్యలకు ఉపక్రమించేరా..?

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంకా వేసవి సెలవులు ముగియనే లేదు.. అప్పుడే ప్రవేశాల పేరిట విద్య దందాకు తెరలేపాయి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు. ప్రధానంగా నారాయణ, శ్రీ చైతన్య, ఎడిఫై తదితర కార్పొరేట్ పాఠశాలలు వక్రమార్గంలో అక్రమ అడ్మిషన్లకు తెరలేపడంతో అదే తీరున పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయి.

### విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల బూచి..

ఎలాగైనా అడ్మిషన్ల టార్గెట్ చేరుకునేందుకు పలు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల బూచి చూపుతున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలుగా విద్య దందాను కొనసాగిస్తున్న శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలతో పాటు అంతర్జాతీయ పాఠశాలలుగా చెప్పుకుంటున్న ఎడిఫై, మాంటిసోరి, అనంతలక్ష్మితో పాటు పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులకు ఫీజుల బూచిని చూపుతూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నాయి. ఏప్రిల్ మాసంలో అయితే ఒక ఫీజు.. మే మాసంలో అయితే ఇంకో ఫీజు.. జూన్ మాసం అయితే ఎలాంటి రాయితీ ఉండదని ఒత్తిడి చేస్తూ ఇప్పటికే అడ్మిషన్లను పూర్తి చేసేశారని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు.

### ఎన్నికల విధులంటున్న అధికారులు.. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆ విద్యాసంస్థలు..

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్లు జరుగుతున్నా.. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి. ఇదేమని అడిగితే ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నామని అధికారులు చెబుతున్నారని.. దీంతో సందిట్లో సడే మీయగా పలు విద్యాసంస్థలు యదేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ అడ్మిషన్లు చేస్తున్నాయి. ఎన్నికల ముగిసిన నేపథ్యంలో ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఫీజుల బూచి చూపుతూ వక్రమార్గంలో అక్రమ అడ్మిషన్లు చేసిన చేస్తున్న విద్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

## ఓపి సేవల్లో అలసత్వం..!

- ఆయుష్మాన్ భారత్ నిధులు బొక్కుతున్నది ఎవరు..
- కనీస వసతులు కల్పించని వైనం..
- నిబంధనలు ఉల్లంఘించి మొత్తం వ్యవహారం..
- వసతుల లేమితో రోగుల బేజారు -పట్టించుకోని యంత్రాంగం..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల ఏర్పాటుచేసిన ఓపి సేవలలో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా కేవలం తూతూ మంత్రంగా ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల మేరకు ఓపి సేవలలో పెద్ద ఎత్తున మార్పులను కల్పించి వాటి ఆధారంగా సేవలను అందించాల్సిన అవసరం ఉంది. వీటికి సంబంధించి డిజిటల్ హెల్త్ ఇంటెన్సివ్ స్కీమ్ (డి హెచ్ ఐ ఎస్) ఇచ్చిన నిబంధనల మేరకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కొత్త నిబంధనల ను ఈ ఏడాది ఫిబ్రవరి 19న విడుదల చేసింది. వాటిలో పూర్తిస్థాయిలో అందించాల్సిన వివిధ అంశాలను అత్యంత ప్రతిష్టా త్మకంగా నమోదు చేసి వాటి మేరకే తమ వసతులను కల్పించాల్సిన అవసరం ఉంది. ఇటీవల తూతూ మంత్రం గా కొత్త ఓపిని ప్రారంభిస్తున్నామని హడావుడి చేసిన



అధికార యంత్రాంగం వాటిలో కనీస అర్హతలు కూడా పాటించకుండా ఎలాంటి వసతులను కల్పించకుండా దానిని ప్రారంభించారు. దీని వెనుక అసలు మర్మం ఏమిటి అనేది అర్థం కాని పరిస్థితి. ఇందులో ఎవరి వాటా వారికి అందడంతో ఏమి జరుగుతున్న ఏమి చేస్తున్న తెలియకుండా అంతా గప్ చుప్ గా వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికోసం ప్రత్యేకంగా నిధుల వచ్చిన వాటిని వినియోగించకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### వసతుల కల్పనలో కొన్ని ఇలా..

ఓపి కేంద్రానికి వచ్చే రోగులకు వారి సహాయకులకు తప్పనిసరిగా ఇంటర్నెట్ సౌకర్యంతో

మిగతా 4లో

## ధర్మవరంలో బెట్టింగ్‌ల జోరు...

- కోట్లాది రూపాయల బెట్టింగులు కడుతున్న వైనం..





**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఏప్పా... పోలింగ్ శాతం చూస్తే ఈ పార్టీనే గెలిచే అవకాశాలున్నాయి. లేదు లేదు పోలింగ్ సరళిని బట్టి చూస్తే ఆ పార్టీ కాదు ఈ పార్టీ గెలిచే అవకాశాలున్నాయి. నేను చెప్పినవారే గెలుస్తారు దీనికి పందెం ఎం తైనా సరే. బెట్ కాద్దామంటూ అవతలి వ్యక్తిని రెచ్చగొట్టేలా చేస్తారు. రెచ్చిపోయిన అవతలి వ్యక్తికూడా నేను చెప్పిన వారే గెలుస్తారంటూ పందెనికి సై అంటారు ఇలా ధర్మవరంలో బెట్టింగుల జోరు సాగుతూనే ఉంది. ఉమ్మడి అనంతజిల్లాలోనే ధర్మవరం అంటేనే ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ బెట్టింగులకు కూడా ఒక ప్రత్యేకత ఉంటుంది. సోమవారం ఎన్నికల పోలింగ్ అలా పూర్తీ అయిందో లేదో బెట్టింగుల జోరుకు పచ్చజెండా ఊపేశారు. ఇప్పటికే కోట్లాది రుపాయిలు చేతులు మారుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

### రూ.కోట్లలో బెట్టింగ్‌లు..

ధర్మవరంలో రూ.5 లక్షల నుంచి రూ.కోటి లేదా ఆపై కూడా బెట్టింగ్లు కడుతున్నట్టు సమాచారం. వారి స్థాయి లేదా నమ్మకాన్ని బట్టి బెట్టింగ్లకు ఎంతకైనా తెగించేందుకు సన్నద్ధమవుతున్నారు. కౌంటింగ్ నాటికి ఈ బెట్టింగ్ల జోరు దాదాపు రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల దాకా కొనసాగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోం ది. ఇప్పటికే దాదాపురూ.1కోటి దాకా పందేలు కాచినట్లు విశ్వసనీయ సమాచారం.

### ఏ టీస్టాల్లో చూసినా గెలుపోటములపై చర్చోపచర్చలే..

మారుమూల గ్రామాల్లో సైతం ఏ టీకొట్టుకు వెళ్లినా ఏ హొటల్ కు వెళ్లిన,

మిగతా 2లో

## జెసి ప్రభాకర్ రెడ్డికి అస్వస్థత

- భాష్ప వాయువుతో తీవ్ర అస్వస్థత
- విషమించిన ఆరోగ్యం
- హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించిన కుటుంబ సభ్యులు



తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్ : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. తాడిపత్రి పట్టణానికి ధర్మవరం కు చెందిన ప్రజా ప్రతినిధి భారీ ఎత్తున తన బలగంతో చేరుకున్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ పెద్ద ఎత్తున జనం గుమికూడటంతో తోపులాట ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో బుధవారం ప్రయోగించిన భాష్పవాయువు ఆయనకు ప్రాణం మీదికి తెచ్చింది. తాడిపత్రి పట్టణంలోని కాంచని ఆసుపత్రి వద్ద ఆందోళన కారులను చెదరగొట్టడానికి ప్రయోగించిన భాష్పవాయువు ప్రభావంతో

మిగతా 2లో

## శ్రీనివాసులు కుటుంబానికి అండగా శ్రీ వెంకటరమణస్వామి బోర్వెల్స్ అసోసియేషన్..

**– శ్రీనివాసులు కుటుంబానికి రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని శ్రీ వెంకటరమణ స్వామి బోర్వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా బోర్వెల్స్ లో పనిచేస్తూ ప్రమాదవశాస్తూ మరణించిన కుటుంబాలకు దాదాపు కోటి రూపాయలు దాకా ఆర్థిక సహాయం అందజేశారు. అందులో భాగంగా కొన్ని రోజుల క్రితం బోర్ వెల్స్ అసోసియేషన్ సభ్యుడు శ్రీనివాసులు అకాల మరణం చెందారని ఆ కుటుంబానికి శ్రీ వెంకటరమణ స్వామి బోర్ వెల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దలవాయి మారెప్ప, వైస్ ప్రెసిడెంట్ దలవాయి వెంకటనారాయణ ఆధ్వర్యంలో 1,50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బోర్వెల్ అసోసియేషన్లో వృత్తిరీత్యా పని చేసుకుంటూ ఏదైనా సంఘటన జరిగినప్పుడు బోర్వెల్ అసోసియేషన్ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో లక్ష రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో కుమార్ ,కదిరప్ప ,బాల అంకన్న ,చిన్న వెంకట రాముడు, శీన, గోవిందు, పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వ్యవసాయ సీజన్ ప్రారంభం తోనే రైతులకు తమ పొలంలో సేద్యం చేసుకోవడానికి డబ్బు లేక ఇబ్బంది పడుతున్నారని, గత సంవత్సరం తీవ్ర కరువు కారణంగా పంటలు పెట్టుబడులు చేతకందక పోవడం పూర్తిగా నష్టపోయారని, ఈ సవంత్సరము పెట్టుబడులు పెట్టలేని స్థితిలో రైతులు ఉన్నారని, ప్రభుత్వం సకాలంలో రైతులకు పంట నష్ట పరిహారము అందజేయాలని అనంతపురం జిల్లా రైతు సంఘం కార్యదర్శి సి. మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇది వరకే కరువు రైతులకు పంట నష్టపరిహారం అందజేస్తున్న ట్లు మే 7న రైతుల అకౌంట్లో జమ చేయడం కోసం బటన్ నొక్కడం జరిగింది కానీ నేటి వరకు అకౌంట్లో డబ్బులు పడలేదని కనీసం ఇప్పటికైనా రైతుల అకౌంట్లో జమ చేస్తే ఖరీఫ్ సీజన్లో వ్యవసాయం చేసుకోవడానికి ఉపయోగం వుంటుందని లేక పోతే రైతుల దగ్గర డబ్బులు లేక తిరిగి వ్యవసాయం చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడతారని కావున ఈ లోగా రాష్ట్రప్రభుత్వం తక్షణమే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## యువకుడు ఆత్మహత్య



అనంతపురం మేజర్ న్యూస్ : పామిడి,పట్టణంలోని తలవాలకట్ట వీధిలో నివాసం ఉంటున్న కట్టుబడి అలీబాషా(28) బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలోని తలవాలకట్ట వీధికి చెందిన కట్టుబడి నబిసాబ్, మునీరా దంప తులకు ఒక్కగానొక్క కుమారుడు అలీబాషా. బేల్దారి పని, చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగించేవాడన్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ కలహాలు తలెత్తాయన్నారు. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి తల్లి, తండ్రి, భార్య ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో సీనియర్ నాయకుడు మృతి

**– నివాళులర్పించిన కందికుంట**

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓరువాయి గ్రామ పంచాయతీలోని మారి శెట్టిపల్లెకు చెందిన టీడిపి సీనియర్ నాయకులు వెంకట రమణ (63) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మృతు ని నివాసంకు వెళ్లి ఆయన భౌతిక ఖా యంపై పూలమాలలు వేసి నివాళుల ర్పిం చారు. వారి కుటుంబ సభ్యులును పరామ ర్శించారు. వెంకటర మణ మృతి పార్టీ కి తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కన్వీనర్ రాజశేఖర్, నాగిరెడ్డి, దేవేంద్ర గౌడ్, మొండెం రాజశేఖర్, రవి తదతరులు ఆయన వెంట ఉన్నారు.



# సత్యసాయి జిల్లాలో 144 సెక్షన్ కొనసాగింపు : ఎస్పీ

**మొదటి పేజీ తరువాయి**

అమలవుతుందన్నారు. జిల్లా ప్రజలు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు , దృష్టిలో పెట్టుకోవా లన్నారు.

### స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు...

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా ఎస్పీ శ్రీ మాధవ్ రెడ్డి తెలిపారు. నిరంతరం సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షించేలా పోలీసుల పహారా ఉంటుందన్నారు. జిల్లాలోని పోలీసులు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తరత్తకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసు పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎటువంటి గొడవలకు వెళ్లకుండా గ్రామ సభలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం అన్ని భద్రత చర్యలు చేపట్టడం జరిగిందని ప్రజలు రాజకీయ పార్టీలకు ఎక్కడైనా ఇబ్బందులు కలిగిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు అందరూ అందుబాటులో ఉంటారని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు.

# ధర్మవరంలో బెట్టింగ్‌ల జోరు...

**మొదటి పేజీ తరువాయి**

ఏ రచ్చబండకు వెళ్లిన అభ్యర్థుల గెలుపోటములపై చర్చలు తప్పా మరొకటి ఆలోచించే పరిస్థితి వారిలో కనిపిం చలేదు. పలానా గ్రామంలో పలానా పట్టణంలో ఆ పార్టీకి ఓట్లు ఎక్కువ వచ్చాయి. లేదా మరో పార్టీకి ఎక్కువగా ఓట్లుపడ్డాయంటూ ఒకరికొకరు చర్చించుకునే పరిస్థితి నెలకొంటోంది. ఇది ఒకరకంగా హెూటళ్లకు బాగా వ్యాపారం జరుగుతుండగా వారి మధ్య బెట్టింగ్ వ్యవహారాన్ని పక్కనున్నవారు సైతం వారివురిలో ఎవరోఒకరికి సహకరిస్తూ మరింత ప్రోత్సహిస్తుండటం వల్ల వారిలో మరింత బెట్టింగ్లకు దారితీసేలా చేస్తోంది.

**ఎవరో ఒకరు నిండామునగక తప్పదేమో.**

2019 ఎన్నికలలో ఇలాగే పందెం కాచి ఓడిపోయిన వారు ఆర్థిక బారాన్ని భరించకలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నవారు లేకపోలేదు. మరికొందరైతే ఐపీ ఎత్తి ఇతర ప్రాంతాలకు వెళ్లి తలదాచుకున్నారు కూడా లేకపోలేదు. ఒకసారి పందెం కాచే వ్యక్తులు కుటుంబసభ్యులను గుర్తుంచుకుంటే అలాంటి అలవాట్లకు దూరంగా ఉండటానికి అవకాశం ఉంటుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ప్రమాదకరంగా మారుతున్న బెట్టింగ్లను కట్టడి చేయకపోతే కొన్ని కుటుంబాలు ఆర్థికంగా కృంగి పోయే పరిస్థితి లేకపోలేదు. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉంటూ తమకు అందే ఇంటలిజెన్స్ రిపోర్ట్ ద్వారా బెట్టింగ్లను అణచివేసి అటువంటి కుటుంబాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉంది. అంతేకాకుండా బెట్టిం గ్రాయళ్లను పట్టుకుని భవిష్యత్తులో జరగబోయే పరిణామాలను వివరిస్తూ కౌన్సిలిం గ్ ఇస్తుంటే అటువంటి బెట్టింగ్ల వైపు వెళ్లే పరిస్థితి ఉండదని పలువురు మేధావులు పేర్కొంటున్నారు.

# జెసి ప్రభాకర్ రెడ్డికి అస్వస్థత

**మొదటి పేజీ తరువాయి**

భాష్ప వాయువును పీల్చుకోవడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. భాష్పవాయువు ప్రయోగంలో ఆయన నడవలేని పరిస్థితిలో ఉండడంతో అధికంగా భాష్ప వాయువును పీల్చుకోవడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో ఆయనను స్థానిక ఆసుపత్రికి తరలించి అటు నుంచి హుటాహుటిన హైదరాబాద్లోని కిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆయనకు ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు వైద్యులు సూచించారు. దీంతో ఆయన అభిమానులు కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవద్దని ఆయనను చూసేందుకు హైదరాబాద్కు తరలి రావద్దని తెలియజేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు న్యూస్ బులిటెన్ విడుదల చేస్తామని వైద్యులు వెల్లడించారు.



# విలువలబడి వేసవి శిబిరాలు ప్రారంభం

కుందుర్పి, మేజర్ న్యూస్ : సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో....ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి విజయవాడ వారి సహకారంతో కుందుర్పి మండల వ్యాప్తంగా 18 గ్రామాలలో విలువలబడి వేసవి శిబిరాలు బుధవారం ప్రారంభమ య్యాయి. కుందుర్పిలో విలువలబడి వేసవి శిబిరాన్ని ప్రారంభించిన సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్కే లెనిన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, సాంకేతికత, నైతికత, పర్యావరణ స్పృహ,సామాజిక బాధ్యతలను పెంపొందించే లక్ష్యంతో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుందుర్పి మండల వ్యాప్తంగా విలువలు బడులు ప్రారంభించి నేటికీ సంవత్సర మైందని...ఈ సంవత్సర కాలంలో వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు విలువల బడులతో మమేకమై మంచి మార్పు దిశగా ముందుకెళ్తున్నారని...ఈ వేసవి సెలవులలో ఉదయం భాషా సామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం... సాయంత్రం కథలు, ఆటలు, పాటలు, చిత్రలేఖనం తదితర కళలు నేర్పించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ,విజయవాడ వారి సహకారంతో నేటి నుండి జూన్ 11వ తేదీ వరకు విలువలబడి వేసవి శిబిరాలు నడవనున్నాయని...ఈ మంచి అవకాశాన్ని కుందుర్పి మండలంలోని విద్యార్థినీ విద్యార్థులం దరూ సద్వినియోగం చేసుకోవాలని... విలువలబడి వేసవి శిబిరాలకు సహకారం అందించడానికి ముందుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి మెంబర్ సెక్రటరీ అపర్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. విలువల బడి వేసవి శిబిరాల ప్రారంభ కార్యక్రమంలో ఆయా గ్రామాల విలువలబడి ఉపాధ్యాయులు, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు లక్ష్మణమూర్తి, రఘువీరా,శ్రీకాంత్, బొమ్మలింగ, చరణ్, సాయి దర్శన్ తో పాటు ఆయా గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుగ్గ సంగాల గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవాల యంలో బుధవారం స్వామి వారి హుండీలు తెరిచి లెక్కింపు చేయగా నగదుగా రూ.1,05,261లు, అన్నదాన హుండీ ద్వారా రూ.4133 లు (ఈ మొత్తము తేది.30.12.2023 నుండి తేది.15.05.2024 వరకు) అనగా 5 నెలలకు ఈ హుండీ లెక్కింపు మొత్తం వచ్చిందని కార్యనిర్వహణాధికారి ఏ క్రిష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో కమీషనర్, దేవదాయశాఖ, విజయవాడ వారు జారీచేసిన సర్క్యులర్ ఉత్తర్వుల అనుసరించి ఉరవకొండ తనిఖీ అధికారి కె రాణి వారి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి అధ్వర్యంలో లెక్కించడం జరిగినది. టెంకాయల షాపు రూ.112000లు, మరియు బియ్యం కేజీ ఒకటికి 17.50 ప్రకారం పొందడం జరిగింది. ఈ కార్యక్రమములో అనంత గ్రామీణ బ్యాంకు అధికారి, గ్రామ పెద్దలు జయ రామిరెడ్డి, పెద్ద లాల్ రెడ్డి, చిన్న లాల్ రెడ్డి, సుంకి రెడ్డి, తిరుమల రెడ్డి, జయ సింహారెడ్డి, రాఘవేంద్ర, ప్రవీణ్ కుమా రెడ్డి, అర్చకులు శ్రీ మంజునాథ స్వామి, సంపత్ స్వామి మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జన్మదిన వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ పుట్టినరోజు వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డు సీతారా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ జన్మదిన వేడుకలకు గుత్తి పట్టణం గ్రామీణా ప్రాంతాల్లో నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి గుమ్మనూరు నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం, యువ నాయకులు ఈశ్వర్, టిడిపి శ్రేణులు మధ్య భారీ కేక్ లు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు. టిడిపి నాయకులు రమేష్, ప్రతాప్ పుట్టినరోజు జరుపుకుంటున్న గుమ్మనూరు నారాయణకు గజమాలతో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు విచ్చేసిన టిడిపి శ్రేణులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజెంట్లను కూడా పెట్టలేని వారికి టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

**– డిసిసి ఉపాధ్యక్షులు కోరి నాగరాజు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తరపున సరైన నాయకుడు లేకపోతే ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టిన వేస్ట్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ ఫండ్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీని భూస్థాపన చేసిన నాయకులు అంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోలింగ్ బూత్ ఏజెంట్లు కూడా పెట్టలేని స్థితిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులకు బి ఫారం ఇవ్వడం ఆశ్చర్యం అని కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు కోరి నాగరాజు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాంటి వారికి రాష్ట్రంలో అత్యంత పదవి ఇలాంటి వాళ్ళకి టికెట్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ నీ సర్వనాశనం చేసిన సీనియర్ నాయకులు మా రాయదుర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మూడు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఏజెంట్లు కూడా పెట్టలేని అభ్యర్థి ఏ మాత్రం ఎవరిని ఏమి పట్టించుకోని ఎంపీ అభ్యర్థి నేను కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకని కాదు ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని పెద్ద మనుషుల ముసుగులో చలామణి అవుతున్న అలాంటి వాళ్లకి నేను వ్యతిరేకిని అన్నారు.

## నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీల లెక్కింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన నగదు కానుకలను నేడు ( గురువారం ) లెక్కించనున్నట్లు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం హుండీల లెక్కింపు వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆలయంలోని ఆరు శాశ్వత హుండీలను నేడు ఉదయం తొమ్మిది గంటలకు లెక్కించనున్నట్లు చెప్పారు. జిల్లా దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తులు హుండీల్లో సమర్పించిన నగదు లెక్కించనున్నట్లు తెలిపారు. హుండీలో కానుకలు లెక్కించేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ అధికారి పిలుపునిచ్చారు.

### ప్రైవేట్ పాఠశాలల్లో

# నిబంధనలు పక్కాగా అమలు కావాలి





**-మండల సర్వసభ్య సమావేశంలో వాడి వేడి చర్చ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో వాటి యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేశారని, విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పేరుతో యదేచ్చగా అక్రమ దందాకు తెర తీశారని, వారి అవినీతి అక్రమాలపై విద్యాశాఖ అధికారుల కనీస పర్యవేక్షణ లేకుంటే ఎలాగని మండల విద్యాశాఖ అధికారిని మండల పరిషత్ పాలకవర్గం నిలదీసింది. బుధవారం ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ఎంపీడీవో అమృతరాజ్, జడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆంగ్ల మాధ్యమ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఎంఈఓ ఈశ్వరప్పను నిలదీశారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ బూట్లు, తదితరాలను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నిలువు దోపిడి చేస్తున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల అవినీతి అక్రమాలపై కనీస పర్యవేక్షణ ఉండాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని యాజమాన్యాలపై ఉక్కు పాదం మోపాలని ఎంఈఓ ఈశ్వరప్పను ఎంపీడీవో అమృతరాజ్ సూచించారు. పట్టణంలో తీవ్రమైన తాగునీటియొద్దడి నెలకొందని, సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ ఫమీద కోరారు. మండల పరిధిలోని నేరమెట్ల గ్రామం జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభం నేలకొరిగి 20 రోజులు గడిచిందని, ఎవరికైనా జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని విద్యుత్ ఏఈ గురుమూర్తి గ్రామ సర్పంచ్ యోగేంద్ర రెడ్డి ప్రశ్నించారు. తక్షణమే విద్యుత్ స్తంభం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ వెలిగొండ నరసింహులు ఆయనకు చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న పశుసంవర్ధక శాఖ సహాయకుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందని, ప్రస్తుతం శిక్షణలో ఉన్నారని, త్వరలోనే ఆర్బికేల్లో వారి సేవలు అందుబాటులో ఉంటాయని పశు వైద్యాధికారి సభ్యులకు తెలిపారు. ఉపాధి కూలీల జాబ్ కార్డులు సాంకేతిక సమస్యల కారణంగా తొలగిపోయాయని, ఆధార్ కార్డుతో అనుసంధానం కాబడిన బ్యాంక్ అకౌంట్ పుస్తకం తీసుకొస్తే వాటిని తిరిగి పునరుద్ధరిస్తామని ఎంపీడీవో అమృతరాజ్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. మిగతా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్, మండల పరిషత్ పరిపాలన అధికారి జయరాములు పాల్గొన్నారు.


## వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పౌర శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైనటువంటి గ్రంథాలయాలలో వేసవి శిక్షణ శిబిరాలు కార్యక్రమం గుంతకల్లు శాఖ గ్రంధాలయం నందు కూడా ఘనంగా ప్రారంభమైనవి. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ప్రముఖ చిత్రకారుడు కె శ్రీధరన్ మరియు గ్రంథాల అధికారి పి కమ్మన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి గ్రంధాల అధికారి పి కమ్మన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేసవి సెలవుల యందు ఐదు సంవత్సరముల పిల్లల నుండి 15 సంవత్సరాల వయసు గల పిల్లల వరకు ప్రతి ఒక్కరూ వారి సెలవులు ఇంటి దగ్గర సమయం వృధా పోకుండా ఉండడానికి మరియు పిల్లల యందు సృజనాత్మకతను వెలికి తీసి చదువు మీద ఆసక్తి పెంచడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కావున పిల్లలు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను ఉదయం 8 గంటల నుండి 12:00 వరకు పుస్తక పఠనము చిత్రలేఖనము వివిధ రకాలైన ఆటపాటలు యందు భాగస్వాములను చేయాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎం హేమలత, సి రాము, రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

### నేటి నుండి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి

## గురుపూజ మహోత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం తారక రామ్ నగర్ లో వెలిసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు స్వామి వారి 331వ ఆరాధన గురు పూజ మహోత్సవం ఈ నెల 16, 17వ తేదీలలో జరుపబడునని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రధానార్చకులు బాలస్వామి తెలిపారు. మే 16వ తేదీన గంగపూజ గణపతి పూజ వివిధ అభిషేకాలు హొమాలు అన్నదానం మే 17వ తేదీన అభిషేకాలు స్వామి వారి ఆరాధన సాయంత్రం మహా ఊరేగింపు కార్యక్రమం జరుగును పై కార్యక్రమంలో ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి తెలిపారు.

### సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన కేంద్రీయ

## విద్యాలయ విద్యార్థులు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాల్లో గుంతకల్లు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు డా. ఎస్ విజయ కుమార్ తెలిపారు. కుమారి రామిశెట్టి హనన్య (473/500) మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తంగా 18% విద్యార్థులు 90% మరియు 50% విద్యార్థులు 80% పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల వారు విద్యార్థులకు తలిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# ఓపి సేవల్లో అలసత్వం..!



మొదటి పేజీ తరువాయి

కూడిన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే వైఫై ని ఏర్పాటు చేయాలి. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ను అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సౌకర్యాలు కల్పించాలి. ఓపి కోసం వచ్చే వారికి వీల్ చైర్లు, ఇతర అవసరాలను తీర్చాల్సి ఉంది. వీటితో పాటుగా మహిళలకు పురుషులకు ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. పూర్తిస్థాయిలో కాంతివంతమైన గాలి వచ్చే ప్రదేశంలో ఓపి సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. ఓపి కోసం వచ్చే వారికి ఇతరత్రా ఇబ్బందులు లేకుండా వికలాంగులు కూడా ఓపి తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలి. నూతన కంప్యూటర్లను అత్యాధునికమైన సాంకేతికత కలిగిన పరికరాలను వినియోగించాల్సి ఉంది. వీటితో పాటుగా తప్పనిసరిగా ఓపి సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాల్సిందని నిబంధనలు పెట్టారు. ఓపి సేవల కోసం వచ్చేవారికి అత్యాధునికమైన ఫ్యాన్లను ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించాల్సి ఉంది. అక్కడికి వచ్చే వారికి సేద తీరేందుకు కూడా ప్రత్యేకమైన చేర్లను ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నాయి.

### తూతూ మంత్రంగా వ్యవహారం..

కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వీటిలో ఏ ఒక్కటి కూడా లేకుండా కేవలం తూతూ మంత్రంగా వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. దీనిలో బడా బాబుల హస్తం ఉండడంతో ఈ వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగిస్తున్నారు. వారి కనుసన్నలలోనే ఈ వ్యవహారం సాగుతోందని దీంతో ఉన్నతాధికారులు కూడా పట్టించుకోకుండా కళ్ళు మూసుకుని వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత తతంగం జరుగుతున్న కనీసం అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓపి సేవల కోసం వచ్చేవారికి కూర్చునేకి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు. ఇక మరుగుదొడ్ల సంగతి అయితే వాటిని పూర్తిగా విస్మరింప చేశారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా



ఇచ్చిన ఏ నిబంధనను కూడా పాటించకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా పూర్తి అలసత్వంతో రోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఓపిని ఏర్పాటు చేశారు. ఓపి కేంద్రంలో కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఫ్యాన్ ను ఏర్పాటు చేయకుండా ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గోపి కేంద్రంలో విధులు నిర్వహించే వారికి అన్ని వసతులు కల్పించాల్సి ఉండగా వాటిలో ఏ ఒక్కటి కూడా కల్పించకుండా చేతులు దులుపుకున్నారు. వారికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ దాతల ద్వారా అందిన ఫ్యాన్లను వారికి అమర్చి చేతులు దులుపుకున్నారు. ఓపి కేంద్రాలలో కూడా ఎక్కడ కూడా ఫ్యాన్ ఏర్పాటు చేయలేదు. గోపి కోసం వచ్చేవారికి వేచి ఉండే వారి కోసం ఎలాంటి కూర్చునేందుకు వసతి కల్పించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఓపి కోసం వచ్చేవారు రోడ్డు అవతల వేచి ఉన్న సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

### ఆయుష్మాన్ భారత్ కింద వచ్చిన నిధులు బొక్కిందెవరు?

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద అభాద్వారా ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి అభ ద్వారా వారికి ఓపి సేవల నమోదు ప్రక్రియను చేస్తున్నారు. వీటికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రూ. 17 లక్షల వరకు నగదు జమ అయిందని, దానిని గుట్టుచప్పుడు కాకుండా ఎలాంటి అనుమానం రాకుండా ఉన్నతాధికారులు బొక్కేసారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల తీవ్ర ఇబ్బందులు పడుతూ అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వడదెబ్బ కారణంగా సొమ్మసిల్లి పడిపోవడంతో తమకు కనీస వసతులు కల్పించండి బాబు అంటూ వేడుకున్నారు. దీంతో కూలర్లను ఏర్పాటు చేస్తామని మాయ మాటలు చెప్పిన ఉన్నతాధికారులు వాటిని ఏర్పాటు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. లక్షల సంఖ్యలో డబ్బులు ఉన్నప్పటికీ వాటిని ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం అలసత్వం వహించడం పై పలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వీటికి సంబంధించిన నిధుల ప్రక్రియను ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఇద్దరూ బడాబాబులు వాటిపై కన్నేసి పూర్తిస్థాయిలో వాటిని మింగేస్తున్నారం టూ ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో ఉన్నతాధికారులకు కూడా వాటా ఉండడంతో వారు వారు చేసే డొంక తిరుగుడు పనులకు కూడా వీరు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకోసమే అక్కడ ఎలాంటి వసతులు సౌకర్యాలు కూడా కల్పించకుండా పర్యవేక్షణకు పరిశీలనకు వచ్చిన అధికారులను సైతం తప్పుదోవ పట్టించి వారు పబ్బం గడుపుతున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా వ్యవహారాన్ని నడిపిస్తుంటే జిల్లాలోని ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నారంటూ ప్రజలు హాహాకారాలు చేస్తున్నారు. కనీస వసతులు సౌకర్యాలు కల్పించకుండా వీటిని ఎలా ఏర్పాటు చేశారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కనీస పర్యవేక్షణ లేకపోవడంపై అనుమానాలు

తాము తీవ్ర అవస్థలు పడుతున్నాము మహాప్రభు.. అంటూ సిబ్బంది వేడుకున్నా అక్కడ కనీస వసతులు కూడా లేకుండా ఓపెనింగ్ నిర్వహించలేమంటూ కొందరు తమ బాధను వ్యక్తం చేసిన అధికారులు మాత్రం వాటిని పట్టించుకోకుండా తాము చేసిందే వ్యవహారం మీరు తప్పకుండా పాటించాల్సిందేనంటూ వారిపై హుకుం జారీ చేశారు. దీంతో అక్కడ చావు బతుకుల మధ్య తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రోజురోజుకు పరిస్థితి చేయి దాటి పోతుండడంతో ఏమి చేయాలో తెలియని దిక్కు తోచని పరిస్థితుల్లో వారు అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహారం కొనసాగుతున్న కనీస చర్యలు కూడా తీసుకోకుండా మొండిగా అక్కడే ఒపీని నిర్వహిస్తున్నారు. కేవలం తమ గొప్పతనాన్ని చాటుకోవాలని తాము ఏదో వెలగబెడుతున్నామంటూ సృష్టించేందుకు ఇలాంటి వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. దీంతో అక్కడికి వచ్చేవారు తీవ్ర అవస్థలు పడుతున్న కనీసం పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్కడ రోజు రోజుకు దిగజారుతున్న వ్యవహారంపై ఉన్నతాధికారులు కనీస పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి చేయి దాటిపోయిందని వాపోతున్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో

# ఓటు వేసేందుకు జనం పోటెత్తారు..

**- ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున పోలింగ్ మంగళవారం తెల్లవారుజామున వరకు సాగిన పోలింగ్ ప్రక్రియ**

**-శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలో 84.82 శాతం - అనంతపురం జిల్లాలో 80.70%**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం పెల్లుబుకింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80 శాతం కంటే అధికంగా ఓటింగ్ నమోదు అయ్యింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఉన్న కంబదూరు పోలింగ్ కేంద్రంలో ఏకంగా మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని కదిరి పోలింగ్ కేంద్రాలలో కూడా అర్ధరాత్రి వరకు పోలింగ్ సాగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 80% కంటే అధికంగా పోలింగ్ నమోదు అవ్వడంపై గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ తామే అధికారంలోకి వస్తామంటూ నాయకులు చెబుతుంటే, మహిళలు పేద మధ్య తరగతి కుటుంబాల ఓటు పూర్తి స్థాయిలో ప్రభావితం చేసి రెండవసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం పెద్ద ఎత్తున కనిపించింది. ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్న ప్రజలు అర్ధరాత్రి వరకు కూడా లైన్లో వేచి ఉండి ఓట్లను వేశారు. అధికార యంత్రాంగం కూడా అప్రమత్తంగా తమ విధులను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు.

జిల్లాలో చెదురు మదురు ఘటనలతో మొత్తానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా తాడిపత్రి నియోజకవర్గంలో అక్కడక్కడ ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని పుట్టపర్తి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణలో టిడిపికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. ధర్మవరంలో చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకుంది. తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇరు వర్గాలు ఒక వర్గం మరో వర్గంపై రాళ్లు రువ్వుకున్న సంఘటన చోటు చేసుకోవడంతో జిల్లాలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. వ్యక్తులపై వాహనాలపై రాళ్లూ రువ్వుతూ ఇరు వర్గాల వారు ఘర్షణలకు పాల్పడ్డారు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు వారిని చెదరగొట్టారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గెలుపుపై ఎవరి అంచనాలు వారు పూర్తిస్థాయిలో వ్యక్తం చేస్తున్నారు.

## కంబదూరు మండలం

## వైసిపల్లి సుంకమ్మ మృతిలో

# ఎలాంటి రాజకీయ కోణాలు లేవు

**- ఓ స్థలం విషయంలో తలెత్తిన చిన్నపాటి గొడవ ఆమె చనిపోయేంత వరకు వెళ్లింది..**

**- సోషల్ మీడియాలో ఈ ఘటనపై అసత్య ప్రచారం చేయడం సరైంది కాదు**

**- సుంకమ్మ భర్త రామదాసు ఫిర్యాదుతో కేసు నమోదు... దర్యాప్తు ప్రారంభం**

**- కళ్యాణదుర్గం రూరల్ ఇన్చార్జి సి.ఐ హరినాథ్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం వైసీపల్లి గ్రామానికి చెందిన సుంకమ్మ చనిపోవడం వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని కళ్యాణదుర్గం రూరల్ ఇన్చార్జి సి.ఐ హరినాథ్ తెలిపారు. కుటుంబ సమస్యల వల్ల సదరు ఘటన జరిగిందని వెల్లడించారు. వారికున్న స్థలం విషయంలో తండ్రిని తల్లి కొట్టడంపై కొడుకు నిలదీసి వాగ్వాదానికి దిగాడు. మాటామాట పెరిగి తల్లిని బండకు గుద్దడంతో సుంకమ్మ చనిపోయింది. వివరాలు...

సుంకమ్మ, రామదాసు దంపతులకు కొడుకు వెంకటేశు ఉన్నాడు. ఇతను అనంతపురంలో ఉంటాడు. వీరికున్న స్థలం విషయంలో తల్లి, తండ్రి గొడవపడ్డారు. తల్లి కట్టెతో తండ్రిని కొట్టింది. ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ అనంతపురం నుండీ వైసిపల్లికి వెళ్లి తండ్రిని ఎందుకు కొట్టావంటూ నిలదీశాడు. తల్లి ఎదురు చెప్పడంతో వెంకటేష్ కోపంతో సుంకమ్మ తలను గ్యాస్ బండకు గుద్దడంతో చనిపోయింది. ఇందులో ఎటువంటి రాజకీయ కోణాలు లేవు. సోషల్ మీడియాలో ఈ ఘటనపై అసత్య ప్రచారం జరుగుతోందన్నారు. రామదాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఫలితాలపై జోరుగా పందేలు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఎన్నికలు ముగిసి రెండు రోజులు పూర్తి కాగా అప్పుడే పార్టీల నాయకులు గెలుపు గెలుపు ఓటములు పై జోరుగా పంద్యాలు కాస్తున్నారు. మంగళవారం వైసీపీ పార్టీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించి బూతుల ప్రకారం ఏ బూతులో ఎంత పోలింగ్ జరిగింది, ఇందులో వైసీపీకి ఎన్ని ఓట్లు రావచ్చునే అంచనా సర్వే నిర్వహించారు. అదేవిధంగా టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తరపున మాజీ మంత్రి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ బుధవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి ఓటర్ల సరళి పై సమీక్షించారు. ఇరు పార్టీలు లెక్కలు వేసుకోనే నేపథ్యంలో పంద్యాలు జోరుగా కొనసాగుతోంది. వైసిపి, టిడిపి గెలుపు గెలుపు ఓటములపై వేలలో లక్షల్లో పంద్యాలు కాస్తున్నారు. అలాగే రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న దానిపైన పంద్యాలుకు సిద్ధం అవుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల ఫలితాలపై చర్చలు జరుగుతున్నాయి. మరికొందరు అభ్యర్థుల మెజార్టీ పైన కూడా పంద్యాలు కడుతున్నారు. ఇరు పార్టీల వారు గెలుపు పై ఎవరికి వారు ధీమాతో పంద్యాలకు సై అంటున్నారు. అయితే గెలుపు గుర్రం ఏ పార్టీదో మరో 19 రోజులకు తెలియనుంది

## వివాహ దినోత్సవం సందర్భంగా మజ్జిగ వితరణ...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరానికి చెందిన జి.నరసారెడ్డి, జి. రాజ్యలక్ష్మి దంపతులు తమ 30వ వివాహ వార్షోత్సవం పురస్కరించుకుని బుధవారం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి స్వచంద సంస్థ సహకారంతో స్థానిక ఆర్ట్స్ కళాశాల ఎదురుగా శిబిరం ఏర్పాటు చేసి 3000 మజ్జిగ పాకెట్లను పంపిణీ చేశారు. దారిన వెళ్ళే పాదచారులు, బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణీకులు, ఆటోడ్రైవర్ లు మజ్జిగ సేవించి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతులు మాట్లాడుతు తమది మడకశిర ప్రాంతమని అనంతపురంలో స్థిర పడ్డామన్నారు. 9ఏళ్లుగా తమ పెళ్ళి రోజున సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నరసా రెడ్డి కుటుంబసభ్యులు కామని రవిశేఖర్ రెడ్డి, మధుమతి, రమేష్ రెడ్డి, అనుపమ, వెంక ట స్నేహిత్ రెడ్డి, లేఖన, జయజీత్ రెడ్డి, మౌర్య వర్ధన్ రెడ్డి, స్నేహితులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పెద్దమ్మ, మారెమ్మల పరుష...

### - కమ్మూరులో బోనాల సమర్పణకు భారీ జనం..

### - వర్షాలు బాగా కురవాలని ప్రత్యేక ప్రార్ధనలు...

కూడేరు, మేజర్ న్యూస్ : ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కాంక్షిస్తూ పెద్దమ్మ మారెమ్మలకు ప్రత్యేక పూజలు చేసినట్లు కమ్మూరు గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం పెద్దమ్మ మారమ్మ పరుస లో భాగంగా దేవాలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేపమండల్లు, నిమ్మకాయల హారాలు, సుగంధ పుష్ప మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. పరుస చివరి రోజు కావడంతో గ్రామస్తులు ప్రతి ఇంటి నుంచి బోనాలు సమర్పించారు. భక్తుల కొంగు బంగారమైన అమ్మవార్లను దర్శించుకునేందుకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి ప్రజలు, కమ్మూరు నివాసుల బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని గ్రామ పెద్దలు ప్రార్థించారు.



# పుట్టపర్తిలో అధిక మెజార్టీతో గెలవబోతున్నాం..

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధిక మెజారిటీతో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నా రు. బుధవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు మండలాలకు చెందిన తెలుగు దేశం ,జనసేన ,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో పోలింగ్ సరళి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకున్న బిజెపి ,జనసేన, టిడిపి, నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఏకపక్షంగా తెలుగుదేశం పార్టికి ఓటింగ్ జరిగిందని పల్లె సింధూర బంపర్ మెజారిటీ తో గెలవనుందన్నారు. వృద్ధులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరడం, స్వచ్చందంగా ఓటర్లు ఇళ్ల నుంచి వచ్చి ఓట్లు వేయడం వంటివి గమనిస్తే ప్రభుత్వం మీద ఎంత వ్యతిరేకకత



ఉందొ అర్థమవుతోందన్నారు. పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ గెలవబోతుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవుతుం దన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి ఆర్థికసాయం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలో మరణించిన రైతు వెంకటరాముదు



తన పొలంలో రసాయన మందును పిచికారి చేస్తూ మృత్యువాత పడ్డాడు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కున కోల్పోయింది. పార్థివ దేహంకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థికసాయం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యని ర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, ఆర్థిక సాయాన్ని అందజేశాడు. రైతు మరణంతో ఆ కుటుంబం చిన్న భిన్నమైందని ప్రభుత్వం ఆ రైతు కుటుంబాన్ని ఆదుకునేలా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం ఎర్రిస్వామి, శ్రీనివాసులు , వెంకట నారాయణ, ఏకంబారి రెడ్డి, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

### - ప్రిన్సిపాల్

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్ లో చేరడానికి విద్యార్థిని విద్యార్థులు ఈనెల 15 నుంచి దరఖాస్తు చేసుకో వచ్చని ప్రిన్సిపల్ వివిఎన్ఆర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కళాశాలలో బైపిసి ఎంపీసీ గ్రూప్స్ ఉన్నాయని, తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం లలో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలియజేశారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. ప్రైవేట్ కళాశాల దీటుగా జూనియర్ కళాశాల నందు విద్యాబోధన చేయడం జరుగుతుందని తల్లిదండ్రులు ఆలోచిం చి జూనియర్ కళాశా లలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.

## అనాథ పిల్లలకి ఉచితంగా విద్యాభ్యాసం

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలోని హిందూపురం రోడ్డులో ఉన్న మాధవ గురుకులం లో కదిరి సేవా భారతి ఆధ్వ ర్యంలో తల్లి తండ్రి లేని పిల్లలు, తల్లి కానీ తండ్రి కానీ లేని పిల్లలు, తల్లిదండ్రులు వికలాంగులుగా ఉన్న పిల్లల్ని తీసుకొని వారికి చదువు, పూర్తి వసతిని కల్పించి వారి ని చదివించడం జరుగుతుంది. మీ యొక్క గ్రామాలలో మీ చుట్టుపక్కల గ్రామా లలో ఇటువంటి పిల్ల లు ఉన్నవారు దయ చేసి మాకు సంప్రదించి వారికి ఉజ్వలమైన భవిష్యత్తును ఇవ్వా లని సేవా భారతి సభ్యులు తెలిపారు. మరిన్ని వివరాలకు.. చరవాణి 9441553155, 91826912008 సంప్రదించాలని కోరారు.

## విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులను



గ్రంథాలయ సంస్థ సంస్థ జిల్లా కార్యదర్శి రమ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు చదవడం, రాయడం, కథలు నేర్పించడం, బొమ్మలు గీయడం నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని,
వేసవి కాలం కావడంతో సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ శిక్ష తరగతులకు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహ్మద్, సిబ్బంది కావేరి ,ముత్యాలమ్మ ,గంగాధర్, మహేష్ పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గోరుమానుపల్లి నారాయ ణ (గడ్డం నారాయణ) తల్లి వెంకట లక్ష్మమ్మ అనారోగ్యం తో బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు స్వగృహానికి విచ్చేసి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, తెలుగు యువత శింగనమల మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, శంకర్ నారాయణ మాసూల్ ప్రకాష్ దండు ప్రకాష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మసూద్ వలి, రంగస్వామి, ఆర్మీ జిలాన్, నరసింహ,శివ, రాజు, శివశంకర్, ఋషెంద్ర, సుర్యనారాయణ, పాల్గొన్నారు.



# సాగు చేసుకోమంటే... అమ్ముకుంటున్నారు

**-ప్రభుత్వమిచ్చిన భూమిలో యదేచ్ఛగా ప్లాట్లు వేసి విక్రయాలు**
**-ఒక్కో సెంట్ రూ.50వేలు చొప్పున విక్రయం**
**-చదును చేస్తున్నానంటూ రాళ్లను ఎర్రమట్టిని అక్రమంగా తరలింపు**
**-లక్షల్లో సంపాదిస్తూ జేబులు నింపుకుంటున్న కసాపురంకి చెందిన వ్యక్తి**
**-అన్నీ తెలిసిన రెవెన్యూ అధికారులు మౌనం ఎందుకో**
**-జిల్లా అధికారుల చొరవతోనైనా ప్లాట్ల విక్రయం ఆగేనా?**

**గుంతకల్లు అర్బన్ మేజర్ న్యూస్ :** నివసించడానికి ఒక సెంటు స్థలం కూడా లేక అనేకమంది ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అలాంటి వారికి స్థలాలు భూములు ఇచ్చి ఇళ్లన నిర్మించడం, జీవనాధారం కల్పించుట కోసం ప్రభుత్వము గతంలో స్థలాలు భూములు అనేకంగా ఇచ్చింది. అయితే ఆ భూములను చదును చేసుకుని అనుకూలమైన పంటలు వేసుకొని సాగు చేసుకోవాల్సిన కొందరు వ్యక్తులు అడిగే వారు లేరని ప్రభుత్వమిచ్చిన భూమిలో ప్లాట్లు వేస్తూ ఇస్తాను సారంగా విక్రయిస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు.

**వివరాల్లోకి వెళ్తే...**

అన్ని తెలిసిన నోరు మెదపని రెవిన్యూ అధికారులు : గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామము ఎంతో ప్రసిద్ధిగాంచినది. అక్కడ స్థలాలు భూములకు విపరీతంగా ధరలు పెరిగిపోయాయి. దాంతో అనేకమంది కళ్ళు ప్రభుత్వ భూములు స్థలాలపై పడుతుంది. అందులో భాగంగానే అదే గ్రామానికి చెందిన ఇద్దరూ



ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో వేసిన ప్లాట్లు

అన్నదమ్ములకు గత కొన్ని సంవత్సరాలు కిందట 201 బి సర్వే నెంబరు లో ప్రభుత్వం డి పట్టా కింద 5 ఎకరాల పొలము సాగు చేసుకోవడం కోసం ఇచ్చింది. అయితే అందులో ఒక వ్యక్తి తనకు వచ్చిన వాటాలో కొంత భూమిని చదును చేసుకొని అందులో ప్లాట్లు వేస్తూ ఒక్కొక్క సెంటు 50వేల రూపాయలు చొప్పున విక్రయిస్తున్నాడు. అందులో ఇప్పటికే కొన్ని ప్లాట్లను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులకు నమ్మించి ఎటువంటి రిజిస్టర్ పత్రాలు లేకుండా కేవలం బాండ్ల పైన రాసిస్తూ ప్లాట్లను ఇష్టం వచ్చినట్లు విక్రయిస్తున్నాడు. ఆ ప్లాట్ లను కొనేటువంటి వ్యక్తులు కూడా సొంత గ్రామానికి చెందిన వ్యక్తి అనే నమ్మకంతో మాత్రమే కొంటున్నారు తప్ప ఎటువంటి పత్రాలను చూసి కొనడం లేదు. అంతేకాకుండా ఆ గుట్టలో ఉండేటువంటి ఎర్రమట్టిని మరియు రాళ్లను నిత్యం ట్రాక్టర్లు ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ మట్టిని రాళ్లను అమ్ముకుంటూ లక్షల్లో సంపాదిస్తున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే నాకు రాజకీయ నాయకులు అండదండలు ఉన్నాయంటూ అంటున్నారు.



ఎర్రమట్టి తరలించడంతో చదునుగా మారిన గుట్ట

**అమ్ముకోవడానికి వీలు లేదు**

ప్రభుత్వం ఇచ్చిన భూమిలో వాటిని చదును చేసుకోవచ్చు అలాగే సాగు చేసుకోవచ్చు. అంతేగాని ప్లాట్లు వేసుకుని విక్రయించడానికి వీల్లేదు అలా విక్రయిస్తున్నట్లు గతంలో మా దృష్టికి రావడంతో ఆ వ్యక్తికి చెప్పి నిలుపుదల చేయించాం. మళ్లీ అక్కడ ప్రస్తుతం ప్లాట్లు వేస్తూ విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు అలా జరిగితుంటే పై అధికారుల దృష్టికి తీసుకొనివెళ్తాం.

**- పవన్ కుమార్. విఆర్ఓ కసాపురం :**

## ఎన్నికల నిర్వహణ అధికారులకు, ఓటర్లకు కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 13వ తేదీన ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం టౌన్, రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, పోలీసులకు, ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వత్థ నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో కన్నా, ఈసారి మహిళలే అధిక సంఖ్యలో పాల్గొనడం, అధిక శాతములో ఓట్లు నమోదు కావడం నిజంగా సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. కాకపోతే పలు పోలింగ్ కేంద్రాలలో తగిన మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని తెలిపారు. అయినా ఓటర్లు ఎండను లెక్కచేయక 13వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో వారికి ఎంతో బాధ్యతగా తమ పనిని నిర్వర్తించడం అభినందించేదగ్గ విషయమని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సిపిఐ, సిపిఎం,కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు నా వెన్నంటే ఉండి ప్రచారమును నిర్వహించడం నాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలుపుతూ వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఓటర్ల తీర్పును శిరసా వహిస్తానని తెలిపారు.



## ఖాళీగా దర్శనమిస్తున్న సచివాలయాలు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని విడపనకల్లు 2 సచివాలయంలో మధ్యాహ్నం ఒంటిగంట అయిన కానరాని సిబ్బంది. ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడంతో 1బి అడంగల్ కోసం వచ్చిన రైతులు నిరాశతో వెనుదిరిగారు. సచివాలయం తలుపులు బార్లుగా తెరిచి ఉండడం చూసి ఎవరైనా ఉన్నారని లోపలికి వెళ్లి చూడగా ఖాళీ కుర్చీలో దర్శనమిచ్చాయి. సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ సెక్రెటరీకి ఫోన్ చేయగా కొంతమంది సిబ్బంది ఫోన్ లేపి సమాధానం చెప్పకుండా స్విచ్ ఆఫ్ చేశారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్ ముగిసి రెండు రోజులైనా గాని విధులకు హాజరు కాకపోవడంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు. అలాంటప్పుడు సచివాలయ తలుపులు తెరవడం ఎందుకు మూసుకొని ఇళ్లలో ఉంటూ జీతాలు తీసుకోవడం మంచిది కదా అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా పని నిమిత్తం సచివాలయాలకు వస్తే ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని వాపోయారు.



## ఓబుల నాయుని పల్లెలో పోలీస్ బందోబస్తు

**- డీఎస్పీ శ్రీనివాసులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబుల నాయుని పల్లిలో ఈనెల 14వ తేదీ ఏజెంటుగా కూర్చున్నారని టిడిపి వర్గీయులపై వైసీపీ నాయకులు దాడి చేశారు. ఎన్నికల పోలింగ్ బూత్ లో టిడిపి వర్గీయులు భోగా లింగమయ్య కుమారుడు సింహాద్రి సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థి తరపున పోలింగ్ ఏజెంట్గా కూర్చున్న రు. ఈ విషయంలో జీర్ణించుకోలేని వైసీపీ వర్గీయులు వారిపై తీవ్రంగా దాడి చేయడంతో మంగళవారం స్థానిక ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది. తదుపరి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ పరామర్శించడం జరిగింది. తదుపరి ముందస్తు చర్యలుగా డి.ఎస్.పి శ్రీనివాసులు రూరల్ ఎస్సై నరేంద్రలు బుధవారం ఓబులాయన పల్లి కు వెళ్లి ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ దాడులు, ప్రతి దాడుల వలన ఎవరికి న్యాయం జరగదని, తప్పు చేసినవారికి శిక్ష తప్పదని తెలిపారు. కావున ప్రజలందరూ చట్టపరంగా జీవించాలే తప్ప, కక్ష సాధింపు చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఓబులాయినిపల్లెలో ముమ్మందు ఎటువంటి సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికే దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఉండాలని తెలిపారు. దాడి చేసిన వారిని తప్పనిసరిగా చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చారు.



## నాలుగు దేవాలయాలకు నాలుగు ట్యాంకులు వితరణ



**- యువర్ ఫౌండేషన్ సంస్థ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ, మండల పరిధిలోని నాలుగు దేవాలయాలకు నాలుగు ట్యాంకులను వితరణ చేయడం జరిగిందని యువర్ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు వైకే. శ్రీనివా సులు డాక్టర్ బి.వి సుబ్బా రావు, కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములోని ఎల్సీకే పురములో గల త్యాగరాజ స్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పురం, మండల పరిధిలోని ముష్టి కోవెల పంచాయితీలోని గువ్వల గండి పల్లి లోని అభయాంజనేయ స్వామి దేవాలయముకు, అనంతపురం జిల్లా నార్పల మండలం, వెంకటం పల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయమునకు, మండల పరిధిలోని గోట్లూరు గ్రామంలో గల మహంకాళి అమ్మ ఆలయమునకు వెరసి నాలుగు ట్యాంకులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు ట్యాంకులకు దాతలుగా కీర్తిశేషులు వంకదారి సుజాతమ్మ జ్ఞాపకార్థం భర్త, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వంకదారి రామచంద్ర గుప్తా, వీరి కుమార్తెలు నీరజ దేవి, షర్మిళాదేవి, హేలశాదేవిలు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాలుగు ఆలయాల కమిటీ వారు, అర్చకులు యువర్స్ ఫౌండేషన్ వారికి, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తూ, వారి పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి నాగేంద్ర, జయంతి వినోద్, గర్రె రమేష్ బాబు, ఓ వి. ప్రసాద్, ఆలయాల కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## దేవి నర్సింగ్ హోమ్‌లో ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరం

**- డాక్టర్ ఎస్ పద్మ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎర్రగుంట, పుట్టపర్తి రోడ్డు, పార్థసారధి నగర్ లో గల దేవి నర్సింగ్ హోమ్ లో ఈనెల 17వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును నిర్వహిస్తున్నట్లు దేవీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్. పద్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్ణాతులైన డాక్టర్ లావణ్య, డాక్టర్ పద్మావతి లచే వైద్య చికిత్సలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలు పుట్టకపోవడం అనేది చికిత్స చేయదగిన మరొక వైద్య స్థితి అని తెలిపారు. అనేకసార్లు గర్భసరవాలు జరగడం, రిపోర్టులు మామూలుగా ఉన్నప్పటికీ గర్భం దాల్చలేకపోవడం, పి సి ఓ ఎస్ సమస్యలు, ఫాలోపియన్ ట్యూబ్ పోవడం, తదితర కారణాలు ఉంటాయని తెలిపారు. కావున సంతానం లేని వారు ఈ అవగాహన శిబిరం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అపాయింట్మెంట్ కొరకు సెల్ నెంబర్ 8105 073250, లేదా 9912031139 కు సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా డయాబెటిస్, థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు కూడా ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచితంగా ఓపి చూడబడునని తెలిపారు. మా ప్రత్యేకతలు దీర్ఘకాలిక విష జ్వరాలు, ఊపిరితిత్తులు సమస్యలు, గుండె సమస్యలు, పక్షవాతం, నరాల సమస్యలు, మధుమేహన సమస్య, కిడ్నీ కాలేయ సమస్యలకు ప్రత్యేక వైద్యం కూడా నిర్వహించబడును తెలిపారు. వైద్యమునకు సంబంధించి ప్రభుత్వ ఉచిత సేవలు, ఆపరేషన్లు, కూడా అందిస్తామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.



## ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్

**కదిరి, మేజర్ న్యూస్ :**పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు ఈ నెల 15 నుంచి ఇంటర్ ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. కళాశాల నందు ఎంపీసీ, బైపిసి, సిఇసిహెచ్ఈసి, ఒకే షనల్ కోర్స్ ఎంపీ హెచ్డబ్ల్యూ (ఫిమేల్) కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంట ర్మీడియట్ పరీక్షల్లో ఈ మార్కులకు గాను 968, 96, 954, 952, 931 అత్యధిక మార్కులు కళాశాల విద్యార్థినులు సాధిం చినట్లు తెలియజేశారు. విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకోవా లని కోరారు.

## హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదు - సీఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : 2016 మార్చి రెండవ తేదీన స్థానిక గేటు కొట్టాల సమీపానగల మిల్లు వెనుక వైపు జరిగిన సాకే గంగరాజు హత్య కేసు సంబం ధించి ఇరువురు ముద్దాయిలు గంగప్ప, ఆంజనేయులకు బుధవారం జిల్లా సెషన్ కోర్టు జీవిత ఖైదీ విధిస్తూ తీర్పు ప్రకటిం చినట్లు పట్టణ సీఐ యతేంద్ర తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయ. మండల పరిధిలోని ఎస్. బండ్లపల్లికి చెందిన సాకి గంగ రాజు, తలుపుల మండలం సబ్బన్న గుంతపల్లికి చెందిన గంగప్ప భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని, అనుమానంతో గంగ ప్ప గంగరాజును హత్య చేయాలని పతకం వేసుకొని సానే వారి పల్లికి చెందిన అతని స్నేహితుడు ఆంజనేయులుతో కలిసి పథకం ప్రకారం 2016 మార్చి రెండవ తేదీన ముదిగుబ్బ పాత ఊరిలో మేకలు కొనడానికి అని తెలిపి గంగప్ప ఆంజనేయు లు తమ ద్విచక్ర వాహనంలో కూర్చో బెట్టుకొని గేటు కొట్టాల సమీపానగల మిల్లు వెనుక వైపు తీసుకుని వెళ్లి అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న కొడవళ్లతో తలపై విచక్షణా రహి తంగా హత్య చేసి పారి పోయారన్నారు.

మృతుని అన్న సాకే వెంగముని ఫిర్యాదు మేరకు అప్పటి నల్లమాడ సీఐ శివ రాముడు ఆదేశాల మేరకు ఎస్సై జయ నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి ముద్దాయిలను రిమాండ్కు పంపడం జరిగిందన్నారు. బుధ వారం వాద ప్రతి వాదనలు కేసు వివరా లు విచారించిన నాల్గవ జిల్లా శేషన్స్ జడ్జి ఇరువురు ముద్దా యిలకు జీవిత ఖైదు అయిదు వేల రూపా యల చొప్పున జరిమా నా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నా రు. ముద్దాయిలకు శిక్ష పడే విధంగా కేసు దర్యాప్తు చేసిన అప్ప టి సీఐ శివరాముడు, ఎస్సై జయ నాయ కులను, కోర్టులో సాక్షు ల విచారణ తదితర విషయాలను పర్యవే క్షించిన ప్రస్తుత ముది గుబ్బ పట్టణ సీఐ యతీంద్ర, కోర్టు సిబ్బంది వెంకటగిరి, గంగాధరలను జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అభినందించినట్టు తెలిపారు.

## మే 17 నుండి 19వ తేదీ వరకు తిరుమలలో శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు..



అనంతపురం మేజర్ న్యూస్ : తిరుమల, 2024 మే 15: శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు మే 17 నుండి 19వ తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరుగను న్నాయి. నారాయణ గిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మూడురోజు ల పాటు జరుగనున్న ఈ వేడుకలో తొలిరోజు శ్రీ మలయప్ప స్వామివారు గజవాహనం, రెండవ రోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోపక్క ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు.

### ఆర్జిత సేవలు రద్దు..

శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 17 నుండి 19వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

### పౌరాణిక ప్రాశస్త్యం

పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన శ్రీ పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది.

ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో శ్రీ పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.

# కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి..

**- సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..**

**- విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి ధ్వజం**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటనలు చేసిన ఆ ప్రకటనను ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లు చేస్తూ నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు. నారాయణ చైతన్య ఎడిఫై వరల్డ్ వేరీడియన్ స్కూల్ అనంతలక్ష్మి ఆల్స్, మాంటిస్వరి ఎలైట్,సంసిద్ స్కూల్ రఘు సైనిక్ స్కూల్ కార్పొరేట్, ఇంటర్నేషనల్ విద్యాసంస్థలు పర్మిషన్ లేకపోయినా కూడా ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేశారన్నారు. డీఈఓ, ఆర్ ఐ ఓ తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను సం దర్శించి ఏవైతే అడ్మిషన్లు చేస్తున్నారో వాటి



పైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. అదేవిధంగా నగరంలో పలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు సెలవు దినాలలో కూడా విద్యార్థులకు మానసిక ఉల్లాసం లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారు తరగతులు హాజరుకాని విద్యార్థులకు విద్యాసంస్థల యాజమాన్యులు భయపెడుతూ మీరు కచ్చితంగా తరగతులకు హాజరుకావాలని హుక్కుమ్ జారీ చేస్తున్నారు. ఎన్నికల సందర్భంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ చేస్తున్న జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు ఏ ఒక్క విద్యా సంస్థలను సందర్శించింది లేదన్నారు. ఎలక్షన్లు పూర్తయినాయి ఇప్పటికైనా కార్పొరేట్ విద్యాసంస్థల దందా దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన , ముందస్తు అడ్మిషన్లు విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రేపటి నుంచి ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించా రు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమామహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు హరిక్రిష్ణ రారాజు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# 19న జీ తెలుగు టీవీ మహోత్సవం

**- సందడి చేయనున్న జయప్రద, రమ్యకృష్ణ, కాజల్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** 2023 తెలుగు టెలివిజన్ పరిశ్రమలో ప్రేక్షకులకు వినోదం పంచుతూ అగ్రగామిగా నిలుస్తున్న ఛానళ్లలో ఒకటి జీ తెలుగు. ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కథనాలతో సాగుతున్న సీరియల్స్తో పాటు భిన్నమైన కాన్సెప్టతో రూపొందుతున్న రియాలిటీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు ఎనలేని వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు టెలివిజన్ చరిత్రలో నూతన ఒరవడి సృష్టిస్తూ విజయపథంలో సాగుతున్న జీ తెలుగు19వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే.

తెలుగు ప్రేక్షకుల నుంచి అశేష ఆదరణ పొందుతూ విజయపథాన కొనసాగుతున్న జీ తెలుగు 19వ వార్షికోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారు. జీ తెలుగు 19 ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సరదాగా సాగిన ఈవేడుకలో జూనియర్-సీనియర్ల మధ్య జరిగిన పోటీ ఆద్యంతం అలరిస్తుంది. సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారు. ఈ ఇద్దరి గ్రాండ్ ఎంట్రీతో ఘనంగా మొదలైన పోటీడ్రామా జూనియర్స్ అంత్యాక్షరి స్కిట్, 1980, 1990 దశకాల్లోని హీరో హీరోయిన్ల గెటప్లతో సాగిన ప్రదర్శనలతో ఆసక్తికరంగా సాగింది. టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ సర్ప్రైజ్ ఎంట్రీ జూనియర్ టీమ్లో మరింత ఉత్సాహం నింపింది. ఈవేదికపై డ్రామా జూనియర్స్ పిల్లల అద్భుత ప్రదర్శనతో కె.విశ్వనాథ్, చంద్రమోహన్, శరత్ బాబు



వంటి తెలుగు సినిమా దిగ్గజ కళాకారులకు నివాళులు అర్పించారు. అనంతరం నటి జయప్రద, రమ్యకృష్ణ వారితో తమ వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకోవడంతో పాటు సినీపరిశ్రమలో వారు పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు.సరదా సాయంకాలాన్ని మరింత వినోదంగా మారుస్తూ జూనియర్స్, సీనియర్స్ బృందం తల్లీ కొడుకులు, అక్కా చెల్లెళ్ల బంధాలను ప్రతిబింబించే అద్భుత ప్రదర్శనతో అలరించారు. రమ్యకృష్ణ నటించిన పాపులర్ చిత్రం అమ్మోరును జూనియర్ టీం రీక్రియేట్చేసింది. యష్మి, ఇతర జూనియర్ టీం సభ్యులు రమ్యకృష్ణ జీవిత ప్రయాణాన్ని వర్ణించే ప్రదర్శనతో అబ్బురపరిచారు. 80, 90, వర్తమానాల్లో ఆల్ టైమ్ ఫేవరెట్హిట్స్ అయిన ప్రముఖ జీ తెలుగు షో సరిగమపలోని పాటలను సీనియర్లు, జూనియర్లు ఆలపించారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం పాత, కొత్త, గతం, వర్తమానాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. ఈ వేడుక జీ తెలుగు 19 సవంవత్సరాల విజయవంతమైన ప్రయాణానికి ప్రతీకగా నిలిచింది.

## 144 సెక్షన్ కొనసాగింపు..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు నేటి నుండి 144 సెక్షన్ అమలులో ఉన్నందున నేటినుండి ఎన్నికలఫలితాలు వెలువడే వరకు మండల వ్యాప్తంగా ప్రతిఒక్కరూ నిబం ధనలు పాటించా లని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, హింసాత్మక ఘటనలు, చట్టవిరుద్ధ కార్యకలా పాలుకు పాల్పడిన గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు.

గ్రామాల్లో అల్లర్లు, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు ఉంటాయని యస్ ఐ లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామాల్లో అంతా ప్రశాంతంగా ఉండాలి

- ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి.. ఆ తర్వాత అంతా కలిసి ఉండాలి
- రాప్తాడు నియోజకవర్గ నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన
- మండలాల వారీగా ఎంత మెజారిటీ వస్తుందని ఆరా..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో ఈసారి ఎంత మెజారిటీ వస్తుంది... ఏ ఏ మండలాల్లో ఎన్ని ఓట్లు మనకు అనుకూలంగా పడ్డాయి... ఇలాంటి అనేక అంశాలను మాజీ మంత్రి పరిటాల సునీత ఆరా తీశారు. అనంతపురం లోని తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులతో ఆమె సమావేశ మయ్యారు. ఎన్నికలు ఎలా జరిగాయి... మీ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా.. అన్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

కొన్నిచోట్ల వైసిపి నాయకులనుంచి ఎదురైన ఇబ్బందులను నాయకులు వివరించారు. ప్రతి గ్రామంలోనూ ఖచ్చితంగా మనకి మెజారిటీ వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా సునీత మాట్లాడుతూ కచ్చితంగా ఈసారి ఎన్నికల్లో గెలవబోతున్నామని.. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనం గ్రామాల వారిగా ఏమేమి హామీలు ఇచ్చామో.. అవన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉం డాలని ఆ తర్వాత అంత కలిసిమెలిసి ఉండాల న్నారు. గ్రామాల్లో రెచ్చగొట్టే వారు ఉంటారని.. వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు..



# ఓటు దొంగల దౌర్జన్యం..!

- అడ్డుకున్న వైసీపీ నేతపై దాడి.. - అధికార యంత్రాంగం మద్దతుగా నిలిచిందా.. - మండలంలో ఎటు చూసినా ఇదే చర్చ..

**బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్ :** పచ్చటి ఓటు దొంగలు బుక్కరాయసముద్రంలో కొత్త ఒరవడి సృష్టించారు. కళ్ళముందే ఓటును దొంగలించిన టీడీపీవారిని ప్రశ్నించినందుకు వైసిపి వార్డు మెంబర్ పైన దాడిజరిగిన సంఘటన మండలమంతా పెద్ద చర్చకు దారి తీసింది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు బుక్కరాయసముద్రంలో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగు తమ్ముళ్లు వీరంగం సృష్టించారట. వైయస్సార్సీపీకి చెందిన మండల ప్రముఖ నాయకుడి పై దాడి చేశారని వైసిపి కార్యకర్తలు నాయకులు తండోపతండాలుగా మండలంలో ఎటు చూసినా చర్చించుకుంటు న్నారు.. సంఘటనలు గల కారణాలు ఒకసారి పరిశీలన చేయగా ఒక విశ్రాంత ఉద్యోగి ఓటు వేయడానికి వెళ్ళగా.. ఆయనకు చూపు సరిగా కనిపించక పోవడంతో అక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి మీరు ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నారని అడగగా ఆ పెద్దాయన ఫ్యాన్ గుర్తుకు వేయాలి సార్ అని చెప్పడంతో ఆ ఉద్యోగి ఆయన మాట వినకుండా సైకిల్ గుర్తుపై గుద్దడంతో అక్కడే ఉన్న కొంతమంది వైసీపీ అభిమానులు అదేమిటి ఆయన ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వస్తే మీరు సైకిల్ గుర్తు మీద ఒత్తడం మంచిది కాదని, అడుగుతుండడంతో టిడిపి కార్యకర్తలు అక్కడున్న వైసీపీ వారిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారని.. వాపోతున్నారు. వైసీపీ కార్యకర్తలు కొందరు పోలీస్ సిబ్బంది టిడిపి వారితో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తున్నారు. టిడిపి వారిని రెచ్చగొట్టి వైసీపీ నాయకుల పై దాడికి ప్రేరేపించిన వారెవరో..? ఆ నేత ఇంటి పైకి రాత్రి 11 గంటల సమయంలో కొంతమంది దళితులను గొడవకు పంపించిన సంఘటన కాలనీలో దుమారం రేపుతోంది. ఇప్పటివరకు బుక్కరాయసముద్రంలో గడచిన 30 సంవత్సరాల నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.

ఇలాంటి సంఘటనలు చూస్తున్న స్థానికులు టిడిపి వారు అధికారంలోకి రాకనే ఇన్ని చేస్తుంటే అధికారంలోకి వస్తే ఇంకెన్ని చేస్తారో అంటూ చర్చించుకుంటున్నారు.

# అనంతపురం క్రికెట్ లీగ్ సీజన్ - 2
## విజేతలుగా నిలిచిన దినేష్ గ్రానిటీస్, అనంత రైజింగ్ స్టార్స్ జట్లు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంత క్రీడా గ్రామం వేదికగా జరుగుతున్న అనంతపూర్ క్రికెట్ లీగ్ సీజన్ 2 టోర్నీలో రెండవ రోజు బుధవారం ఉదయం మ్యాచ్లో దినేష్ గ్రానైట్స్ వర్సెస్ యునైటెడ్ చాంపియన్స్ జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన దినేష్ గ్రానైట్స్ జట్టు 18.5 ఓవర్లలో 144 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. జట్టులో అష్రఫ్ 63, జయంత్ కృష్ణ 26, ఖాదర్ వలీ పరుగులు చేయగా రాజకుల్ల యప్ప 18 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొ ట్టారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన యునైటెడ్ ఛాంపియన్స్ జట్టు 17.5 ఓవర్లలో 118 పరుగులు చేసి కుప్పకూలింది. అర్జున్ టెండూల్కర్ 41, మణి ప్ 23 పరుగులు చేశారు. తన్వీర్ జమాల్ నాలుగు, జగన్మోహన్ రెడ్డి రెండు వికెట్లు పడగొట్టారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన అష్రఫ్ కు భాస్కర్ రెడ్డి అవార్డ్ అందజేశారు.

**ఇండియన్ సిక్సర్స్ జట్టు పై అనంత రైజింగ్ స్టార్స్ జట్టు విజయం..**

టాస్ గెలిచిన అనంత రైజింగ్ స్టార్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. దినేష్ వర్మ 37, ప్రశాంత్ 52, దత్తారెడ్డి 30 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన ఇండియన్ సిక్సర్ జట్టు 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసింది. సంపత్ కుమార్ సింగిల్ మాన్ షో ద్వారా 77 పరుగులు చేశాడు. సంజయ్ నాయుడు 31 పరుగులు, మహబూబ్ పీరా 33 పరుగులు చేశారు. అనంత రైసింగ్ స్టార్స్ జడ్డు 12 పరుగుల తేడాతో గెలుపొందింది.



నేడు ఫ్యామిలీ క్లబ్ వర్సెస్ అనంత రైసింగ్ స్టార్స్, దినేష్ గ్రానిటీస్ వర్సెస్ ఇండియన్ సిక్సర్స్ జట్ల మధ్య మ్యాచులు జరుగుతాయని ఏ డి సి ఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# గ్రామాల్లో ప్రజలకు అవగాహన : ఎస్సై

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఎన్నికలు ముగిశాయి ప్రశాంతంగా ఉండండి, ఎలాంటి గొడవలు అల్లర్లకు వెళ్ళకండి అంటూ శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు గ్రామాల బాట పట్టారు. జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు. పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బుక్కపట్నం మండలం పరిధిలో ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో మండలం పరిధిలో ఎక్కడ ఎటువంటి హింసాత్మకమై న సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టి , అప్రమత్తం చేస్తూ గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఎవరు గొడవలకు అల్లర్లకు వెళ్ళకండి ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. ఏమైనా మండలం పరిధిలో సంఘటనలు జరిగితే పోలీసు వారికి తెలియజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ బాబు తో పాటు ఏఎస్ఐ లు రమణ , మస్తాన్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

